# క్రైం కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 123 మంగళవారం 10-02-2026 పేజీలు : 4 వెల : 2/-

Website:- https://www.crimecounter.in/



క్రైం కౌంటర్ News

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలంగాణ సూర్యాపేట్ జిల్లా తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

రిపోర్టర్లు కావలెను

- జిల్లా బ్యూరోలు
- నియోజక వర్గ ఇన్చార్జీలు

Contact No: 98497 07349


## 27వార్డు అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యం.

బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మహమ్మద్ ఖాజా షరీఫ్ .






క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, ఫిబ్రవరి 09 ( గురునాథం జిల్లా బ్యూరో )

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజక వర్గం కోదాడ మున్సిపల్ పరిధిలోని 27వ వార్డు అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం వార్డు ప్రజలకు అందుబాటులో ఉండి మీ సేవకుడి గా కృషి చేస్తానని నన్ను ఆశీర్వదించి కారు గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ 27 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి మహమ్మద్ ఖాజా షరీఫ్ అన్నారు. వార్డులో కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని వారి ఆధ్వర్యంలో కోలాటాలతో, డిజె సౌండ్ తో మేళ తాళాలతో, వేల సంఖ్యలో మహిళలు డప్పు వాద్యాలతో భారీ ర్యాలీతో వీధి, వీధులు తిరుగుతూ, గడప గడపకు ముమ్మర ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు వార్డులోని అనేక సమస్యలను పరిష్కరించామని గుర్తు చేశారు. మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ నాయకత్వంలో వార్డులో ఉన్న డ్రైనేజీ వ్యవస్థ, అనేక సమస్యలు పరిష్కరించామని తెలిపారు. వార్డు ప్రజలు కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. మున్సిపల్ అధికారుల పూర్తి సహాయ సహకారాలతో పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి వార్డుని అభివృద్ధి చేస్తానని తెలిపారు. 27 వ వార్డ్ లో ఉన్న అనేక మౌలిక సదుపాయాలను వార్డు పరిశుభ్రత, మంచినీటి సరఫరా, విద్యుత్, డ్రైనేజ్ ,నూతన సిసి రోడ్ల నిర్మాణం పనులు చేపట్టి వార్డు అభివృద్ధి చేసి ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతామని తెలిపారు. కావున ప్రతి ఒక్కరు కారు గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.

ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళ సోదరీ, సోదరీమణులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 27వ వార్డులో ముమ్మర ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షేక్ షాబుద్దీన్.

- నన్ను మీ సహోదరుడిగా ఆశీర్వదించండి.
- వార్డు అభివృద్ధికి సహకరించండి.
- 27వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షేక్ షాబుద్దీన్.




క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, ఫిబ్రవరి 09 ( గురునాథం జిల్లా బ్యూరో )

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మున్సిపల్ లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 27వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షేక్ షాబుద్దీన్ ముమ్మర ప్రచారం చేస్తూ గడప గడపకు వెళుతూ ప్రతి ఒక్కరిని ఆప్యాయతగా పలకరిస్తూ, మీ అందరి ఆదరాభిమానాలతో నాకు కేటాయించిన కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తు పై మీ అమూల్యమైన ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించి నన్ను మున్సిపాలిటీకి పంపిస్తారని, వార్డు అభివృద్ధికి మన ప్రియతమ నాయకులు నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, మన స్థానిక శాసన సభ్యురాలు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి శ్రీమతి ఉత్తమ్ పద్మావతి రెడ్డి సహాయ సహకారాలతో పెద్ద ఎత్తున మున్సిపల్ నుండి నిధులను తీసుకువచ్చి మన వార్డు అభివృద్ధికి నా వంతు కర్తవ్యం గా పాటుపడతానని, మీ యొక్క సహాయ సహకారాలు అందిస్తారని, నేను మన వార్డు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజల యొక్క అవసరాలు తెలుసుకుంటూ, వార్డు ప్రజల కు ఏమేమి అవసరాలు ఉన్నవో సుదీర్ఘంగా సమీక్ష చేసి 27వ వార్డు లో గల ప్రజలకు అన్ని విధాలుగా సహకరిస్తూ, సీసీ రోడ్ల నిర్మాణం, సైడ్ డ్రైనేజీ కాలవలు నిర్మాణం, అర్హులైన ప్రతి ఒక్కరికి అవసరం ఉన్న కొలది ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, ఉచిత కరెంటు పథకం, గ్యాస్ సబ్సిడీ పథకం, వికలాంగులకు, వయోవృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు రావటానికి ప్రయత్నం చేస్తానని, నన్ను మీ సహోదరుడిగా ఆశీర్వదించి మన వార్డు అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తారని, మీ అమూల్యమైన ఓటు హస్తం గుర్తుపై వేసి అఖండ మెజార్టీతో గెలిపించి నన్ను ఆశీర్వదిస్తారని మీ తోపుట్టుగా మీకు పేరు పేరునా నా హృదయపూర్వక నమస్కారాలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డులో గల స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళ సోదరీ, సోదరీమణులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 17వ వార్డులో ముమ్మర ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎలమందలి నరసయ్య.

- నన్ను మీ సహోదరుడిగా ఆశీర్వదించండి.
- వార్డు అభివృద్ధికి సహకరించండి.
- 17వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎలమందలి నరసయ్య.





క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, ఫిబ్రవరి 09 ( గురునాథం జిల్లా బ్యూరో )

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మున్సిపల్ లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 17వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎలమందలి నరసయ్య ముమ్మర ప్రచారం చేస్తూ గడప గడపకు వెళుతూ ప్రతి ఒక్కరిని ఆప్యాయతగా పలకరిస్తూ, మీ అందరి ఆదరాభిమానాలతో నాకు కేటాయించిన కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తు పై మీ అమూల్యమైన ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించి నన్ను మున్సిపాలిటీకి పంపిస్తారని, వార్డు అభివృద్ధికి మన ప్రియతమ నాయకులు నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, మన స్థానిక శాసన సభ్యురాలు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి శ్రీమతి ఉత్తమ్ పద్మావతి రెడ్డి సహాయ సహకారాలతో పెద్ద ఎత్తున మున్సిపల్ నుండి నిధులను తీసుకువచ్చి మన వార్డు అభివృద్ధికి నా వంతు కర్తవ్యం గా పాటుపడతానని, మీ యొక్క సహాయ సహకారాలు అందిస్తారని, నేను మన వార్డు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజల యొక్క అవసరాలు తెలుసుకుంటూ, వార్డు ప్రజల కు ఏమేమి అవసరాలు ఉన్నవో సుదీర్ఘంగా సమీక్ష చేసి 17వ వార్డు లో గల ప్రజలకు అన్ని విధాలుగా సహకరిస్తూ, సీసీ రోడ్ల నిర్మాణం, సైడ్ డ్రైనేజీ కాలవలు నిర్మాణం, అర్హులైన ప్రతి ఒక్కరికి అవసరం ఉన్న కొలది ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, ఉచిత కరెంటు పథకం, గ్యాస్ సబ్సిడీ పథకం, వికలాంగులకు, వయోవృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు రావటానికి ప్రయత్నం చేస్తానని, నన్ను మీ సహోదరుడిగా ఆశీర్వదించి మన వార్డు అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తారని, మీ అమూల్యమైన ఓటు హస్తం గుర్తుపై వేసి అఖండ మెజార్టీతో గెలిపించి నన్ను ఆశీర్వదిస్తారని మీ తోపుట్టుగా మీకు పేరు పేరునా నా హృదయపూర్వక నమస్కారాలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డులో గల స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళ సోదరీ, సోదరీమణులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 24 వ వార్డు అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తా ఆశీర్వదించండి.

- హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రార్థన.
- 24వ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సలపాటి శివకృష్ణ.



క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, ఫిబ్రవరి 09 ( గురునాథం జిల్లా బ్యూరో )

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజక వర్గం కోదాడ మున్సిపల్ పరిధిలోని 24 వ వార్డు అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం వార్డు ప్రజలకు అందుబాటులో ఉండి మీ సేవకుడిగా కృషి చేస్తానని ఆశీర్వదించి హస్తం గుర్తుపై ఓటు వేసి అఖండ ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ 24 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి సలపాటి శివకృష్ణ అన్నారు. సోమవారం వార్డులో గడప గడపకు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి స్థానిక శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డి పూర్తి సహాయ సహకారాలతో పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి వార్డుని అభివృద్ధి చేస్తానని తెలిపారు. 24 వ వార్డ్ లో ఉన్న అనేక మౌలిక సదుపాయాలను వార్డు పరిశుభ్రత, మంచినీటి సరఫరా, విద్యుత్, డ్రైనేజ్ ,నూతన సిసి రోడ్ల నిర్మాణం పనులు చేపట్టి వార్డు అభివృద్ధి చేసి ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతామని తెలిపారు. కావున ప్రతి ఒక్కరు హస్తం గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు,

అంబటి కర్ర శ్రీనివాసరావు, కందరబోయిన వీరస్వామి, కందరబోయిన వేలాద్రి, రాయపూడి వెంకటనారాయణ, మైస రమేష్, అంబటి వెంకటేష్, ఓరుగంటి పాండు, అంబటికల వెంకన్న మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు కరివేపల్లి సుకన్య, బెతు సావిత్రి, పెద్ద ఎత్తున మహిళలు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## 2వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న మిత్రపక్షాల అభ్యర్థి రాయపూడి కాటంరాజు.

- రెండు బంధాలను కలిపేదే ఉంగరం.
- ఉంగరం గుర్తుపై ఓటెయ్యండి అ, త్యధిక మెజార్టీతో గెలిపించండి.



క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, ఫిబ్రవరి 09 ( గురునాథం జిల్లా బ్యూరో )

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మునిసిపల్ ఎన్నికల్లో 2వ వార్డు అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆశీర్వదించి గెలిపించాలని కాంగ్రెస్, టిడిపి, బలపర్చిన సిపిఐ అభ్యర్థి రాయపూడి కాటమరాజు అన్నారు. సోమవారం గడప గడపకు విస్తృతస్థాయి ప్రచారం బైకు ర్యాలీ భారీ ఎత్తున నిర్వహించారు. అనంతరం ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించండిని ఓట్లను అభ్యర్థించారు. అనంతరం కాటంరాజు మాట్లాడుతూ అభివృద్ధి బాధ్యత నాది అని భరోసా ఇస్తున్నాని అన్నారు. మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, సిపిఐ నాయకులు బతినేని హనుమంతరావు ల సహకారంతో వార్డులోని ప్రధాన సమస్యలు తాగునీరు, విద్యుత్, వార్డు పరిశుభ్రత, డ్రైనేజ్, సిసి రోడ్ల నిర్మాణ పనులు, పనులు చేపట్టి పట్టణంలోని ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. స్థానిక నాయకులు, కార్య కర్తలు ఓటింగ్ పూర్తి అయ్యే వరకు విశ్రమించకుండా పార్టీ గెలుపు కు సైనికుల పని చేయాలన్నారు. ఇంటింట ప్రచార సమయంలో మాకు సహకరిస్తున్న ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్తకు నాయకులకు రుణపడి ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో నిజాం, ముస్తఫా, మాతంగి బసవయ్య, మాతంగి ప్రసాదు, కొండా కోటయ్య, అలవాలా లక్ష్మీనారాయణ, మౌలానా, శంకర్, రాముడు, మాతంగి విద్యాసాగర్, తోళ్ళ ఆనంద్, చిర్ర విశ్వంత్, తోళ్ళ శ్రీనాథ్, సిద్ధూ, సతీష్, సాయికుమార్, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 12వ వార్డులో గుండపనేని పద్మ నాగేశ్వరరావు విస్తృత ప్రచారం.

- హస్తం గుర్తుకె ఓటు వేసి నన్ను గెలిపించండి.
- ఓటు బాధ్యత మీది, అభివృద్ధి బాధ్యత నాది.
- అభ్యర్థి గుండపనేని పద్మ నాగేశ్వరరావు.





క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, ఫిబ్రవరి 09 ( గురునాథం జిల్లా బ్యూరో )

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మునిసిపల్ ఎన్నికల్లో 12 వ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి గుండపనేని పద్మ నాగేశ్వరరావు ప్రచారంలో దూసుకెళుతున్నారు. ప్రచారంలో భాగంగా వినూత్న రీతిలో ఇంటింటికీ తిరుగుతూ ప్రతి ఒక్కరికి బొట్టు పెట్టి ఓటు అభ్యర్థించారు. ఓటు వేయండి-గెలిపించండి, ఓటు మీది- అభివృద్ధి బాధ్యత నాది అని భరోసా ఇస్తూ ప్రచారంలో దూసుకు వెళుతున్నారు. ఎమ్మెల్యే పద్మావతి, ఉత్తమ్ ల సహకారంతో కోదాడ పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు. అభివృద్ధిని ఆదరించి కాంగ్రెస్ పార్టీనీ గెలిపించాలని అని అన్నారు. ప్రతి ఒక్కరు ఓటు వేయాలన్నారు. స్థానిక నాయకులు, కార్య కర్తలు ఓటింగ్ పూర్తి అయ్యే వరకు విశ్రమించకుండా పార్టీ గెలుపుకు పట్టుదలతో కృషి చేయాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గార్లపాటి వీరారెడ్డి, కాటంరెడ్డి ప్రసాద్ రెడ్డి, చందా నిర్మల, తాడేపల్లి గోవిందరావు, వడ్డెం పూడి కృష్ణ, ఆవుల వెంకటేశ్వరరావు, ఆవుల బాబు, మొక్కపాటి సైదులు, వెంకటేశ్వర్లు, కార్యకర్తలు, అభిమానులు, కాలనీ మహిళలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 18 వ వార్డు ప్రజల సహకారంతో మీ ముందుకు వస్తున్న స్వతంత్ర అభ్యర్థి కర్రి సుబ్బారావు.

- నన్ను మీ సహోదరుడిగా ఆశీర్వదించండి, వార్డు అభివృద్ధికి తోడ్పడండి.
- ఉంగరం గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించండి.
- మీ అందరి అభిమానాలు పొందిన మీ కర్రీ సుబ్బారావు.






క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, ఫిబ్రవరి 09 ( తోళ్ల గురునాథం జిల్లా బ్యూరో )

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మున్సిపల్ తేదీ.11-02-2026 న జరగనున్న ఎన్నికల సందర్భంగా స్నేహశీలి, మృదుస్వభావి, అజాతశత్రువు, 18 అవార్డు ప్రజల్లో మహోన్నతమైన స్థానాన్ని సంపాదించుకోని తాను యుక్త వయస్సు నుండి ఈరోజు వరకు కాంగ్రెస్ పార్టీ నీడలోనే పెరిగి, కాంగ్రెస్ పార్టీ అంటే తాను ప్రాణంగా భావించి, నిరంతరం కాంగ్రెస్ పార్టీకి ఎంతో ఎనలేని కృషిచేసి, చివరకు కొందరి కుటిల బుద్ధి గల రాజకీయ నాయకుల వలన అధిష్టానం దృష్టిలో గుర్తింపు లేకుండా పోయి, చివరకు తాను స్వయంగా స్వతంత్ర అభ్యర్థిగా నైనా పోటీ చేసి ప్రజల ఆశీర్వాదం పొంది అత్యధిక మెజార్టీతో గెలుస్తానని నమ్మకంతో, గెలిచి ఆ గెలుపును కాంగ్రెస్ పార్టీకే అంకితం చేస్తానని దృఢ సంకల్పంతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న కర్రి సుబ్బారావు కు కేటాయించిన ఉంగరం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి మున్సిపాలిటీ పంపిస్తారని, ఆయన భావోద్వేగంతో మీ ముందుకు వస్తూ మీ ఆశీర్వాదం పొందాలని దృఢ నిశ్చయముతో మొక్కు వోని పోరాటంతో మన పెద్దలు గౌరవనీయులు బద్దం భద్రారెడ్డి, గర్నెకోటేశ్వరరావు, ఇంకా పెద్దల ఆశీర్వాదంతో మీ ముందుకు వస్తున్న మన ప్రియ మిత్రుడు కర్రి సుబ్బారావు ను ఆశీర్వదించి మీ అమూల్యమైన ఓటును ఉంగరం గుర్తుపై వేసి కాంగ్రెస్ పార్టీ అధిష్టానికి కానుకగా ఇచ్చేందుకు తీసుకున్న నిర్ణయానికి ప్రతి ఒక్కరూ స్వాగతిస్తూ మీ వంతు కర్తవ్యం గా మీ సహాయ సహకారాలు అందిస్తారని ఆయన ఎంతో ఆవేదనతో మీ ముందుకు వస్తున్నాడు. అతనిని ఆశీర్వదించి మున్సిపాలిటీ పంపగలరని వారు మరోసారి మీ అందరికీ పేరుపేరునా నమస్కారాలు తెలియజేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ సీనియర్ నాయకులు బద్దం భద్రారెడ్డి మాట్లాడుతూ, కొంతమంది కాంగ్రెస్ పార్టీని అభాస్ పాలు చేయాలని, మన అమ్మ ప్రియతమ నేత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, నిరంతరం నియోజకవర్గ ప్రజల కొరకు అలుపెరగని పోరాటం చేస్తూ, ఈ కోదాడ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అభివృద్ధి పథంలో ముందు వరుసలో ఉంచాలని కొన్ని వేల కోట్ల రూపాయల నిధులను మన ప్రియతమ నేత తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆశీస్సులతో ప్రవేశపెట్టి, ఇంకా కొన్ని వేల కోట్ల రూపాయలు నిధులు కొరకు ప్రయత్నం చేస్తూ, ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తూ, నియోజకవర్గం ప్రజలే తన తోబుట్టులుగా, తన పిల్లలుగా భావిస్తూ, మన నియోజకవర్గానికి పెద్ద అమ్మగా, పెద్దదిక్కుగా ఉన్న మన స్థానిక శాసన సభ్యురాలు శ్రీమతి ఉత్తమ్ పద్మావతి రెడ్డి గారిని కూడా అభాష్ పాలు చేయాలని కొందరు కుటిల బుద్ధిగల రాజకీయ నాయకులు వారికి లేనిపోని అబద్ధాలు మూటగట్టి వారికి అందజేసి కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని కాంగ్రెస్ పార్టీ కొరకు తాన ప్రాణాలు సైతం ఇవ్వటానికి కూడా లెక్కచేయని నాయకులను వారి దృష్టిలో చెడుగా చిత్రీకరించి కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని తప్పు త్రోవ పట్టిస్తున్న కొందరి దుష్ట బుద్ధి గల నాయకులకు బుద్ధి చెప్పి 18 వ వార్డు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న కర్రి సుబ్బారావును భారీ మెజార్టీతో గెలిపించి మన అమ్మకి, కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి గిఫ్టుగా ఇస్తామని వారు భావోద్వేకముగా మాట్లాడారు. ఈ విషయంలో ఎంత దూరమైనా వెళ్ళటానికి మేము సిద్ధంగా ఉన్నామని కర్రీ సుబ్బారావు గెలుపునకు 18 వ వార్డు ప్రజలు సహాయ సహకారాలు మాకు ఎల్లవేళలా ఉంటాయని ఉండాలని, వార్డు ప్రజలకు ఆదివారం మధ్యాహ్నం సుమారు 800 మందికి మంచి రుచికరమైన భోజనం వసతిని ఏర్పాటు చేసి అందించి కార్యక్రమాన్ని నిర్వహించి, వారి ఆశీస్సులు సుబ్బారావు గారికి ఉండాలని వారిని

కోరినారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ ప్రముఖులు, సీనియర్ నాయకులు, పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలు, విద్యావంతులు, అభిమానులు, కార్యకర్తలు, భారీ సంఖ్యలో మహిళ సోదరీ సోదరీమణులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తోనే కోదాడ అభివృద్ధి సాధ్యం.





- కోదాడ వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్.
- రెండవ వార్డు స్వతంత్ర అభ్యర్థి నీ విరమింపజేసిన
- చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్.

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, ఫిబ్రవరి 09 ( గురునాథం జిల్లా బ్యూరో)

కోదాడ నియోజకవర్గమును అన్ని విదాలుగా అభివృద్ధి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. సోమవారం కోదాడ మున్సిపల్ పరిధిలోనే రెండో వార్డులో పుట్టబంతి తిరుపతిరావు స్వతంత్ర అభ్యర్థిగా ప్రచారం నిర్వహిస్తున్నాడు. స్వతంత్ర అభ్యర్థి తిరుపతరావును పిలిచి కౌన్సిలర్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నియమించిన వ్యక్తికి సపోర్టుగా ఉండి ప్రచారం నిర్వహించాలని స్థానిక నాయకులు ముస్తఫా కోఆర్డినేటర్లతో కలిసి స్వతంత్ర అభ్యర్థికి నచ్చజెప్పి ప్రచారాన్ని విరమింప చేశారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సిపిఐ అభ్యర్థి రాయపూడి కాటంరాజుకు తిరుపతిరావు పూర్తి మద్దతు తెలుపుతున్నట్లు వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ 35 వార్డులలో నిలబడిన కౌన్సిలర్లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. 1100 వందల కోట్ల రూపాయలతో కోదాడలో అభివృద్ధి కార్యక్రమాలు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి చేపడుతున్నారని విద్య, వైద్యం, డ్రైనేజ్, తాగునీరు, సాగునీరు, సిసి రోడ్లు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు అన్నారు. అవినీతి పాలన లేకుండా ప్రజలకు మేలు జరిగే విధంగా కార్యక్రమాలు జరుగుతున్నాయని సన్న బియ్యం, రేషన్ కార్డ్, ఉచిత విద్యుత్, ఉచిత బస్సు, రుణమాఫీ, 500 రూపాయలకే గ్యాస్, ఉద్యోగకాశాలు, సంక్షేమ కార్యక్రమాలు ఇస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీదే అని అన్నారు. పట్టణ ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బత్తినేని హనుమంతరావు,
షేక్ నిజాం, బానోత్ బాబు నాయక్, కిన్నెర నాగయ్య వేపూరి సుధీర్, షేక్ ముస్తఫా, ఎలుగూరి నాగరాజు, విజయ రామారావు, అలవాల లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు

## 35 వార్డులకు 35 వార్డులు కాంగ్రెస్ పార్టీ గెలవబోతోంది.



కాంగ్రెస్ నాయకులు కాసాని శివ.

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ,
ఫిబ్రవరి 09 ( గురునాథం జిల్లా బ్యూరో)

ఉత్తమన్న పద్మమ్మ అభివృద్ధి కార్యక్రమాల వలన కోదాడ మున్సిపాలిటీలో 35 వార్డు లకు 35 వార్డులు కాంగ్రెస్ పార్టీ గెలవబోతుందని తెలిపారు. చరిత్రలో మునుపేనోడు లేని సన్న బియ్యం, ఉచిత కరెంటు, మహిళలకు ఫ్రీ బస్సు మొదలగు పథకాలతో అభివృద్ధికి మారుపేరుగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నిలిచిందని రెండు నియోజకవర్గాల అభివృద్ధి ప్రదాతలుగా ఉత్తమన్న పద్మములు నిలిచారని వారి కృషివలన 35కి 35 వార్డు కాంగ్రెస్ పార్టీ గెలవబోతుందని తెలిపారు. ముఖ్యంగా 16 వార్డులో కాజా ఏ జాసుద్దీన్ భాయ్ 15 అవార్డులో షఫీ బాయ్ అత్యధిక మెజారిటీతో గెలవబోతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ బుడిగం నరేష్, అభ్యర్థులు షఫీ, ఏజాసుద్దీన్, నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 100 మీటర్ల పరుగు పందెంలో మహాత్మ జ్యోతిబాలురా పాఠశాల విద్యార్థి దీవెన ప్రథమ బహుమతి



విద్యార్థిని అభినందించిన ప్రిన్సిపల్ విజయ్ కుమార్

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి కల్వకుర్తి:-

మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సీఎం కప్పు 2025 రెండో అడిషన్లో గ్రామపంచాయతీ నుండి రాష్ట్రస్థాయి వరకు జరిగే ఈ పోటీలు ఫిబ్రవరి 9వ సోమవారం నాడు కల్వకుర్తిలో అథ్లెటిక్స్ భాగంగా జరిగిన 100 మీటర్ల పరుగు పందెంలో మహాత్మ జ్యోతిబాలురా పాఠశాల విద్యార్థి 9వ తరగతి దీవెన 100 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ బహుమతి పొంది జిల్లాకి ఎంపిక కావడం జరిగింది దీనిపై ఎంజేపి పాఠశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ విద్యార్థిని అభినందిస్తూ క్రీడలో మానసిక ఉల్లాసంతో పాటు శరీరక దృఢత్వానికి కూడా ఉపయోగపడతాయని కావున ప్రతి విద్యార్థి ఏదో ఒక క్రీడల్లో పాల్గొనాలని చేసి పాఠశాలకు తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని కోరుచున్నాను , పాఠశాల పి ఈ టి శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది అభినందించడం జరిగింది

## అన్నదాతలకు రేవంత్ సర్కార్ గుడ్‌న్యూస్..



రైతులకు రేవంత్ రెడ్డి సర్కార్ త్వరలోనే భారీ శుభవార్త చెప్పనుంది. రైతులకు ఇచ్చే రైతు భరోసా నిధులు మున్సిపల్ ఎన్నికల తర్వాత ఇస్తారని భావించగా.. పోలింగ్ కంటే ముందే నిధులు విడుదల చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. అన్నీ అనుకున్నట్లు జరిగితే.. ఈనెల 11వ తేదీ లోపే అన్నదాతల అకౌంట్లలో డబ్బులు జమ కానున్నాయి. తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల ముందే రైతులకు సర్కార్ గుడ్‌న్యూస్ చెప్పనున్నట్లు తెలుస్తోంది. ఈనెల 11వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో మున్సిపల్ ఎన్నికలు జరగనుండగా.. పోలింగ్ కంటే ముందే.. రైతులు ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న రైతు భరోసా నిధులను రిలీజ్ చేయనున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే పుర పోలింగ్‌కు ముందే అన్నదాతలకు శుభవార్త చెప్పాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే అర్హులైన రైతుల అకౌంట్లలోకి రైతు భరోసా నిధులను జమ చేసేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టినట్లు సమాచారం. అయితే సర్కార్ ఖజానాలో డబ్బులేకపోవడం వల్ల రైతు భరోసా నిధులు పడటం ఆలస్యం అవుతున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే బహిరంగ మార్కెట్ నుంచి భారీగా నిధులను సమీకరించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఇప్పటికే రూ.9000 కోట్ల రుణాల కోసం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ)కి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇండెంట్ పెట్టినట్టు తెలుస్తోంది. మొత్తం రూ.9 వేల కోట్ల మేర రుణాలను 13 ఏళ్ల నుంచి 27 ఏళ్ల కాల పరిమితితో తీసుకోనున్నట్లు సమాచారం. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనుకున్నది జరిగితే.. ఈనెల 10వ తేదీన ఆర్‌బీఐ నిర్వహించే ఈ-వేలం ద్వారా ఆ రూ.9 వేల కోట్ల నిధులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఖజానాలో జమ కానున్నాయి. దీంతో మున్సిపల్ ఎన్నికల కంటే ముందు రోజే.. ప్రభుత్వ అకౌంట్ల నుంచి రైతు భరోసా సొమ్ము నేరుగా రైతుల అకౌంట్లలో జమ చేసే అవకాశాలు ఉన్నాయని సంబంధిత వర్గాల ద్వారా తెలుస్తోంది. అయితే ప్రస్తుతం రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో.. ఎన్నికల కోడ్ అమలులో ఉండగా.. ఇలాంటి సమయంలో రైతు భరోసా నిధులు పడతాయా లేదా అనే డౌట్ అవసరం లేదు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నా రైతు భరోసా నిధులు విడుదలకు ఎలాంటి అడ్డంకి ఉండదు. ఎందుకంటే కేవలం కొత్తగా అమలు చేసే పథకాలు మాత్రమే ఎన్నికల కోడ్ సందర్భంగా అమలు చేయరాదు. కానీ రైతు భరోసా గతంలో నుంచే అమలులో ఉన్న పథకం కాబట్టి నిధుల విడుదలకు ఎలాంటి ఇబ్బంది ఉండదు. ఈ నేపథ్యంలోనే ఒక్కో రైతుకు ఎకరానికి రూ.6 వేల చొప్పున ప్రభుత్వం నిధులు జమ చేయనుంది.

## రైతులకు తప్పని తిప్పలు



బేతవోలు గ్రామం లో యూరియా పంపిణీ వద్ద రైతులు ఘర్షణ
యూరియా బుక్ చేసుకున్న కూడా రైతులకు యూరియా ఇవ్వడం లో పాలకవర్గం విఫలం

క్రైమ్ కౌంటర్ న్యూస్ ఫిబ్రవరి 9 బేతవోలు
పాలకవ్గం లోని అధికారులు అవగాహన లేమి తో రైతులు ఇబ్బందులు

చిలుకూరు మండలం బేతవోలు గ్రామం లో రైతులను ఇబ్బంది కి గురిచేస్తున్న వ్యవసాయ అధికారులు పలు మార్లు ఫోన్ లు చేసిన స్పందించని ఏఓ ?

యూరియా పంపిణీలో జాప్యం మరియు పాలకవర్గం సరైన సమయంలో పంపిణీ చేయాలని గ్రామ రైతులు కోరారు.



## కోట్లు కురిపిస్తున్న మేడారం హుండీలు..




మేడారం హుండీల లెక్కింపుల్లో కోట్ల ఆదాయం వస్తోంది. ఇప్పటివరకు 5 రోజుల పాటు హుండీల లెక్కింపు ప్రక్రియ పూర్తి కాగా.. ఏకంగా రూ.11.83 కోట్ల ఆదాయం సమకూరినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఇంకా పూర్తి స్థాయిలో లెక్కింపు చేపట్టేందుకు మరో రెండు రోజుల సమయం పడుతుందని పేర్కొన్నాయి. ఇక హుండీల్లో 18 దేశాలకు చెందిన కరెన్సీ లభించినట్లు తెలిపాయి. డబ్బుల లెక్కింపు పూర్తయిన తర్వాత బంగారం, వెండి, ఇతర ఆభరణాలను లెక్కించనున్నారు. ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర అయిన మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర ఇటీవల పూర్తయిన సంగతి తెలిసిందే. దాదాపు రెండున్నర కోట్ల మంది భక్తులు వచ్చి.. అమ్మవార్లను దర్శించుకున్నట్లు తెలంగాణ ప్రభుత్వం వెల్లడించింది. ఇక మేడారంలో ఏర్పాటు చేసిన హుండీలను హనుమకొండకు తీసుకువచ్చి.. టీటీడీ కల్యాణ మండపంలో గత గురువారం రోజున లెక్కింపు ప్రక్రియను రాష్ట్ర దేవాదాయ శాఖ అధికారులు ప్రారంభించారు. ఇవాళ్టికి గత 5 రోజులుగా హుండీలను లెక్కించే పనిలో దేవాదాయ శాఖ సిబ్బంది తలమునకలై ఉన్నారు. ఇక ఐదోరోజు 163 హుండీలను లెక్కించిన అధికారులు ఇప్పటివరకు వచ్చిన ఆదాయం వివరాలను వెల్లడించారు. ఇవాళ ఒక్కరోజే 163 హుండీలను లెక్కించగా.. అందులో మొత్తం రూ.1.12 కోట్ల ఆదాయం సమకూరినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలోనే ఇప్పటివరకు గత 5 రోజుల్లో మొత్తం 788 హుండీలను లెక్కించినట్లు దేవాదాయ శాఖ అధికారులు వెల్లడించారు. ఇందులో మొత్తంగా ఇప్పటివరకు రూ.11.83 కోట్ల ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఇందులో మన దేశ కరెన్సీతోపాటు విదేశాలకు చెందిన నోట్లు వస్తున్నాయని పేర్కొన్నారు. ఇప్పటివరకు దాదాపు 18 దేశాలకు చెందిన నోట్లు వచ్చాయని వెల్లడించారు. మిగిలిన హుండీల లెక్కింపు ప్రక్రియ కూడా ముమ్మరంగా సాగుతోందని ఆలయ సిబ్బంది పేర్కొన్నారు. లెక్కింపు పూర్తి కావడానికి మరో రెండ్రోజుల సమయం పట్టవచ్చని సిబ్బంది అంచనా వేశారు. ఇప్పటివరకు డబ్బులు మాత్రమే లెక్కిస్తుండగా.. ఈ నోట్లు మొత్తం లెక్కించడం పూర్తి అయిన తర్వాత బంగారం, వెండి వస్తువులను వాటి బరువు ఆధారంగా విలువను నిర్ధరించనున్నట్లు వెల్లడించారు. మరోవైపు.. మేడారం మహాజాతరలో ఏర్పాటు చేసిన హుండీల ద్వారా వచ్చిన మొత్తం ఆదాయంలో 33 శాతాన్ని మేడారం పూజారులకు అందించనున్నారు. ఇక గతంలో నిర్వహించిన మహాజాతరలో సుమారు రూ.13 కోట్ల ఆదాయం సమకూరింది. అయితే.. ఈసారి భారీగా పెరగనున్నట్లు దేవాదాయ శాఖ అభిప్రాయం వ్యక్తం చేస్తోంది. గతంతో పోల్చితే 3 రెట్లు అధికంగా హుండీ ఆదాయం వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఇక మొత్తం హుండీల లెక్కింపునకు దాదాపు 10 రోజులకు పైనే సమయం పడుతుందని పేర్కొంటున్నారు. హుండీల్లో డబ్బులు, బంగారం, వెండి, ఇతర ఆభరణాలు, విదేశీ కరెన్సీ లెక్కింపు ఇంతా పూర్తి అయిన తర్వాత మొత్తం ఈసారి ఆదాయం ఎంత వచ్చింది అనేదానిపై అధికారిక ప్రకటన చేయనున్నారు. ఈ మహాజాతరలో భాగంగా గద్దెల ప్రాంగణంలో మొత్తం 828 హుండీలను ఏర్పాటు చేశారు. వాటిలో 780 ఇనుప హుండీలు కాగా.. 45 వస్త్ర హుండీలు, 3 బియ్యం హుండీలు ఉన్నట్లు దేవాదాయ శాఖ అధికారులు వెల్లడించారు. ఇక హుండీల్లో పాత రూ.500, రూ.1000 నోట్లు కూడా వస్తున్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. మరోవైపు.. మరికొందరు భక్తులు పేపర్లు, నోట్లపై తమ కోరికలను రాసి వాటిని తీర్చాలంటూ సమ్మక్క సారలమ్మలను వేడుకున్నారు.




# ఇంగ్లాండ్‌కు చుక్కలు చూపించిన పసికూన!



టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా ముంబైలోని వాంఖడే స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌లో ఇంగ్లాండ్ జట్టుకు నేపాల్ చుక్కలు చూపించింది. పసికూన నేపాల్ అద్భుత పోరాట పటిమను కనబరిచినప్పటికీ.. చివరి బంతి వరకు సాగిన ఈ ఉత్కంఠ పోరులో ఇంగ్లాండ్ కేవలం 4 పరుగుల తేడాతో గట్టెక్కింది. సామ్ కరన్ ఆఖరి ఓవర్‌లో అద్భుతంగా బౌలింగ్ చేసి ఇంగ్లాండ్‌ను పరాభవం నుంచి కాపాడారు.

## తడబడిన ఇంగ్లాండ్.. ఆదుకున్న బెథెల్, బ్రూక్

టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ జట్టుకు ఆరంభంలోనే నేపాల్ బౌలర్లు షాకిచ్చారు. ఓపెనర్ ఫిల్ సాల్ట్ (1) త్వరగానే ఔట్ కాగా.. కెప్టెన్ జోస్ బట్లర్ (26) కాసేపు మెరిసి వెనుదిరిగాడు. 57 పరుగులకే 3 వికెట్లు కోల్పోయిన కష్టాల్లో ఉన్న ఇంగ్లాండ్‌ను జాకబ్ బెథెల్, హ్యారీ బ్రూక్ ఆదుకున్నారు. బెథెల్ (55 పరుగులు, 35 బంతుల్లో), హ్యారీ బ్రూక్ (53 పరుగులు, 32 బంతుల్లో) అర్ధ సెంచరీలతో రాణించారు. చివర్లో విల్ జాక్స్ కేవలం 18 బంతుల్లో 39 పరుగులు చేయడంతో ఇంగ్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 184 పరుగులు చేయగలిగింది.

## నేపాల్ ధీటైన సమాధానం.. దిపేంద్ర సింగ్ మెరుపులు

అనంతరం 185 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన నేపాల్ ఏమాత్రం బెదరలేదు. ఓపెనర్ కుశాల్ భుర్తెల్ (29) జోఫ్రా ఆర్చర్ ఓవర్‌లో వరుసగా మూడు ఫోర్లు బాది ఇంగ్లాండ్‌కు హెచ్చరికలు పంపాడు. ఆ తర్వాత కెప్టెన్ రోహిత్ పౌడెల్ (39), దిపేంద్ర సింగ్ ఐరీ (44 పరుగులు, 29 బంతుల్లో) ఇంగ్లాండ్ స్పిన్నర్లను ఉతికి ఆరేశారు. అదిల్ రషీద్ వేసిన ఒకే ఓవర్‌లో 19 పరుగులు రావడంతో వాంఖడే మైదానం నేపాల్ అభిమానుల కేకలతో మారుమోగిపోయింది.

## ఆఖరి ఓవర్ డ్రామా.. కాపాడిన సామ్ కరన్

చివరి 3 ఓవర్లలో నేపాల్ విజయానికి 38 పరుగులు అవసరమైన దశలో లోకేష్ బామ్ సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. దీంతో సమీకరణం చివరి ఓవర్‌లో 10 పరుగులకు చేరుకుంది. సామ్ కరన్ వేసిన ఆఖరి ఓవర్‌లో మొదటి ఐదు బంతులు చాలా కట్టుదిట్టంగా పడ్డాయి. చివరి బంతికి 6 పరుగులు అవసరమైన సమయంలో లోకేష్ బామ్ కేవలం ఒక్క పరుగు మాత్రమే తీయగలిగాడు. ఫలితంగా నేపాల్ 180 పరుగుల వద్ద నిలిచిపోయింది. ఇంగ్లాండ్ 4 పరుగుల తేడాతో అతికష్టం మీద విజయాన్ని అందుకుంది.



# పాక్‌తో ముగిసిన ఐసీసీ చర్చలు..



ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా భారత్, పాకిస్థాన్ మధ్య జరగాల్సిన మ్యాచ్‌పై ఇప్పటికీ సందిగ్ధత కొనసాగుతోంది. షెడ్యూల్ ప్రకారం కొలంబో వేదికగా ఆదివారం ఈ హై ఓల్టేజ్ మ్యాచ్ జరగాల్సి ఉంది. అయితే భారత్‌తో మ్యాచ్‌ను ఆడబోమని పాకిస్థాన్ ప్రభుత్వం ప్రకటించింది. బంగ్లాదేశ్ జట్టుకు ఐసీసీ అన్యాయం చేసిందని, ఆ దేశానికి మద్దతుగా ఈ నిర్ణయం తీసుకున్నామని పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రకటించారు. భారత్‌తో మ్యాచ్ ఆడేందుకు తమ ప్రభుత్వం అనుమతించడం లేదని ఐసీసీకి పీసీబీ తెలిపింది. రూ.4500 కోట్ల వ్యాపారంతో ముడిపడి ఉన్న ఈ మ్యాచ్‌ను ఎలాగైనా నిర్వహించాలనే పట్టుదలతో ఐసీసీ ఉంది. ఈ క్రమంలోనే పీసీబీతో ఐసీసీ చర్చలు జరిపింది. లాహోర్‌లో ఆదివారం పీసీబీ ఛైర్మన్ మోహిసిన్ నఖ్వీతో ఐసీసీ డిప్యూటీ ఛైర్మన్ ఇమ్రాన్ ఖవాజా, బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు ప్రెసిడెంట్ అమీనుల్ ఇస్లాం సమావేశమయ్యారు. ఐదు గంటలకు పైగా ఈ చర్చలు జరిగినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా ఐసీసీ ముందు పీసీబీ మూడు డిమాండ్లు ఉంచినట్లు వార్తలు వస్తున్నాయి. ఇందులో మొదటిది బంగ్లాదేశ్ క్రికెట్ అభివృద్ధి కోసం ఐసీసీ నుంచి మరిన్ని నిధులు ఇవ్వడం. రెండోది టీ20 ప్రపంచకప్‌లో పాల్గొననప్పటికీ బంగ్లాదేశ్‌కు పార్టిసిపేషన్ ఫీజు మంజూరు చేయడం. మూడోది భవిష్యత్‌లో బంగ్లాదేశ్‌కు ఐసీసీ ఈవెంట్ ఆతిథ్య హక్కులు ఇవ్వడం. ఈ క్రమంలోనే భారత్‌తో మ్యాచ్ ఆడే విషయంపై పాకిస్థాన్‌కు ఐసీసీ 24 గంటల డెడ్‌లైన్ విధించినట్లు తెలుస్తోంది. ఈ చర్చల సారాంశాన్ని పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌కు పీసీబీ ఛైర్మన్ మోహ్సిన్ నఖ్వీ వివరిస్తాడని, ప్రధానిదే తుది నిర్ణయమని పాకిస్థాన్ మీడియా పేర్కొంది. షెహబాజ్ షరీఫ్ సూచనల మేరకే పీసీబీ నడుచుకుంటుందని స్పష్టం చేసింది. ఐసీసీ తీసుకునే ఏ నిర్ణయానికైనా బీసీసీఐ కట్టుబడి ఉంటుందని బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్ రాజీవ శుక్లా తెలిపాడు. ఈ వ్యవహారంపై బీసీసీఐ తరపున ఎలాంటి కామెంట్ చేయం. ఐసీసీ తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉంటాం.

## రెండు వర్గాలుగా పీసీబీ..

మరోవైపు భారత్‌తో మ్యాచ్ ఆడే విషయంలో పీసీబీ రెండు వర్గాలుగా చీలిపోయినట్లు తెలుస్తోంది. కొందరు భారత్‌తో మ్యాచ్ ఆడాలంటే మరికొందరు ఆడవద్దని వాదిస్తున్నట్లు సమాచారం. మరోవైపు పాకిస్థాన్ మనసు మార్చుకొని భారత్‌తో మ్యాచ్ ఆడేందుకు సుముఖత వ్యక్తం చేస్తుందని ఐసీసీ అధికారులు ఆశిస్తున్నారు.

## అసలు సమస్య ఏంటంటే..?

తమ ఆటగాళ్ల భద్రత నేపథ్యంలో భారత్‌లో పర్యటించలేమని, తమ ప్రపంచకప్ మ్యాచ్‌లను శ్రీలంకకు తరలించాలని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు(బీసీబీ) చేసిన విజ్ఞప్తిని ఐసీసీ తోసిపుచ్చింది. బంగ్లా ఆటగాళ్ల భద్రతకు ఎలాంటి ముప్పులేని హామీ ఇచ్చింది. అయినా బంగ్లాదేశ్ వినకుండా టోర్నీ నుంచి తప్పుకుంది. దాంతో ఐసీసీ స్కాట్లాండ్‌కు అవకాశం కల్పించింది. ఈ నిర్ణయాన్ని పీసీబీ తప్పుబట్టింది. భారత్‌కు ఒక న్యాయం? బంగ్లాదేశ్ ఒక న్యాయమా? అని మండిపడింది. ఐసీసీ టీ20 ప్రపంచకప్ మొత్తానికి దూరంగా ఉంటామని హెచ్చరించింది. చివరకు భారత్‌తో మ్యాచ్‌ను మాత్రమే ఆడమని తమ నిరసనను తెలియజేస్తోంది.

# ఇటలీపై స్కాట్లాండ్ ఘన విజయం!



ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో స్కాట్లాండ్ తొలి విజయాన్ని నమోదు చేసింది. గ్రూప్-సీలో భాగంగా పసికూన ఇటలీతో సోమవారం కోల్‌కతా జరిగిన మ్యాచ్‌లో స్కాట్లాండ్ 73 పరుగుల తేడాతో గెలుపొందింది. స్కాట్లాండ్ ఆల్‌రౌండర్ మైఖేల్ లీస్క్(5 బంతుల్లో 22 నాటౌట్, 4/17) సంచలన ప్రదర్శనతో తమ జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన స్కాట్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 207 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఆ జట్టు ఓపెనర్ జార్జ్ మున్సే(54 బంతుల్లో 13 ఫోర్లు, 2 సిక్స్‌లతో 84) తృటిలో శతకం చేజార్చుకోగా.. బ్రాండన్ మెక్‌ముల్లెన్(18 బంతుల్లో 4 సిక్స్‌లతో 41), మైఖేల్ లీస్క్(5 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 22 నాటౌట్) మెరుపులు మెరిపించారు. ఇటలీ బౌలర్లలో అలీ హసన్, గ్రాంట్ స్టేవర్ట్, జేజే స్మట్స్ తలో వికెట్ తీసారు. అనంతరం ఇటలీ 16.4 ఓవర్లలో 134 పరుగులకు ఆలౌటైంది. బెన్ మానెంటీ(31 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 52) హాఫ్ సెంచరీతో రాణించగా.. హ్యారీ మనేంటి(25 బంతుల్లో ఫోర్, 3 సిక్స్‌లతో 37) పర్వాలేదనిపించాడు. స్కాట్లాండ్ బౌలర్లలో మైఖేల్ లీస్క్(4/17) నాలుగు వికెట్లు తీయగా.. మార్క్ వాట్(2/24) రెండు వికెట్లు పడగొట్టాడు. బ్రాడ్ కర్రీ, ఒలివర్ డేవిడ్సన్, బ్రాడ్ వీల్ తలో వికెట్ తీసారు. వెస్టిండీస్‌తో తొలి మ్యాచ్‌లో ఓడిన స్కాట్లాండ్.. ఇటలీపై సమష్టి ప్రదర్శనతో విజయం సాధించింది. రెండు మ్యాచ్‌ల్లో ఒక విజయంతో గ్రూప్-సీలో రెండో స్థానంలో కొనసాగుతోంది.

## ఇటలీ కెప్టెన్‌కు తీవ్ర గాయం..

తొలి సారి టీ20 ప్రపంచకప్ టోర్నీకి అర్హత సాధించిన ఇటలీ క్రికెట్ జట్టుకు తమ అరంగేట్ర మ్యాచ్‌లోనే కోలుకోలేని దెబ్బ తగిలింది. కోల్‌కతాలోని ప్రఖ్యాత ఈడెన్ గార్డెన్స్ మైదానంలో స్కాట్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఇటలీ కెప్టెన్ వేన్ మాడ్సెన్ తీవ్రంగా గాయపడ్డాడు. స్కాట్లాండ్ ఇన్నింగ్స్ నాలుగో ఓవర్‌లో ఓపెనర్ జార్జ్ మున్సే కొట్టిన షాట్‌ను మిడ్ వికెట్‌లో ఫీల్డింగ్ చేస్తున్న మాడ్సెన్ స్టన్నింగ్ డైవ్‌తో అడ్డుకునే ప్రయత్నం చేశాడు. అయితే అతని ఎడమ భుజం బలంగా నేలను తాకడంతో డిస్‌లొకేట్ అయ్యింది. తీవ్ర నొప్పితో మాడ్సెన్ మైదానం వీడాడు. అతను మళ్లీ ఫీల్డింగ్‌తో పాటు బ్యాటింగ్ కూడా రాలేదు.

# ఆ బుడ్డోడిని టీమిండియాలోకి తీసుకోండి



టీమిండియా టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీని అంతర్జాతీయ క్రికెట్‌లో ఆడించాలని కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ డిమాండ్ చేశాడు. అద్వితీయమైన ప్రదర్శనతో అదరగొడుతున్న ఈ 14 ఏళ్ల కుర్రాడిని వీలైనంత త్వరగా భారత సీనియర్ జట్టులోకి తీసుకోవాలని ట్వీట్ చేశాడు. అండర్ 19 ప్రపంచకప్ 2026లో భాగంగా ఇంగ్లండ్‌తో జరిగిన ఫైనల్లో వైభవ్ సూర్యవంశీ భారీ శతకంతో చెలరేగిన సంగతి తెలిసిందే. 80 బంతుల్లో 15 ఫోర్లు, 15 సిక్స్‌లతో 175 పరుగులు చేసిన వైభవ్ సూర్యవంశీ.. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుతో పాటు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డ్ గెలుచుకున్నాడు. 15 సిక్స్‌లు, 15 ఫోర్లతోనే 150 పరుగులు చేసిన వైభవ్ సూర్యవంశీపై సోషల్ మీడియా వేదికగా ప్రశంసల జల్లు కురుస్తోంది. వెంటనే వైభవ్ సూర్యవంశీని భారత జట్టులోకి తీసుకోవాలని అభిమానులు డిమాండ్ చేస్తున్నారు.

## ఇక ఆడించాల్సిందే..

కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ కూడా సోషల్ మీడియా వేదికగా ఇదే అభిప్రాయం వ్యక్తం చేశాడు. 'వైభవ్ సూర్యవంశీని వీలైనంత త్వరగా ఉన్నత స్థాయి క్రికెట్‌లోకి తీసుకురావాల్సిన అవసరం ఉంది. గతంలో మనం క్రీజులో 14 ఏళ్ల మేధావిని చూశాం. ఆయన పేరు సచిన్ టెండూల్కర్. ఆ సమయంలో మనం ఆయన ఎంతో కాలం వేచి ఉండేలా చేయలేదు.' అని ఒక కమర్షియల్ ప్రకటనలోని వైభవ్ సూర్యవంశీ ఫొటోను షేర్ చేశాడు. సచిన్ తరహాలోనే వైభవ్ సూర్యవంశీకి అవకాశాలు ఇవ్వాలని అభిప్రాయపడ్డాడు.సచిన్ టెండూల్కర్ తన 16 ఏళ్ల వయసులో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టాడు. 1973లో పుట్టిన సచిన్.. 16 ఏళ్ల వయసులో 1989 పాకిస్థాన్ పర్యటనకు ఎంపికయ్యాడు. సాధారణంగా ఆ వయసు ఆటగాళ్లు ఏజ్ క్రికెట్ ఆడుతారు. కానీ సచిన్‌లోని అపార ప్రతిభను గుర్తించిన నాటి సెలెక్టర్లు వయసుతో సంబంధం లేకుండా జట్టులోకి తీసుకున్నారు. స్కూల్, ఏజ్ క్రికెట్‌లో సచిన్ పరుగుల మోత మోగించాడు. స్కూల్ స్థాయిలో తన సహచర ఆటగాడైన వినోద్ కాంబ్లితో కలిసి సచిన్ నెలకొల్పిన భాగస్వామ్యం ఇప్పటికీ ఓ సెన్సేషన్. రంజీ క్రికెట్‌లో నిలకడగా రాణించడంతో పాటు బ్యాటింగ్‌లో టెక్నిక్, ఫియర్‌లెస్ గేమ్ సెలెక్టర్లను ఆకట్టుకుంది. సచిన్‌ను భారత జట్టులోకి తీసుకోవడం అప్పట్లో సాహోసోపేతమైన నిర్ణయమే.

## కనీస వయసు 15 ఏళ్లు..

ఐసీసీ రూల్స్ ప్రకారం అంతర్జాతీయ క్రికెట్ ఆడేందుకు కనీస వయసు 15 ఏళ్లు నిండి ఉండాలి. ఒకవేళ ఏదైనా దేశం 15 ఏళ్ల లోపు ఆటగాడిని ఆడించాలి అనుకుంటే, ఐసీసీకి ప్రత్యేకంగా దరఖాస్తు చేసుకోవాలి. ఆ ఆటగాడి మానసిక, శారీరక దృఢత్వాన్ని పరీక్షించిన తర్వాతే ఐసీసీ అనుమతి ఇస్తుంది. ఈ నిబంధనను ఐసీసీ 2020లో ప్రవేశపెట్టింది. ఆటగాళ్ల భద్రత, మానసిక పరిపక్వతను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నారు. వైభవ్ సూర్యవంశీ ప్రస్తుత వయస్సు కేవలం 14 ఏళ్లు మాత్రమే. ఐసీసీ నిబంధన ప్రకారం అతను 15 ఏళ్లు నిండిన తర్వాతే అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడే అవకాశం ఉంది. వైభవ్‌ను సచిన్ టెండూల్కర్‌తో పోల్చినప్పటికీ, ప్రస్తుత కాలంలో పోటీ చాలా ఎక్కువగా ఉంది. దేశవాళీ క్రికెట్‌లో (రంజీ ట్రోఫీ వంటివి) వైభవ్ సూర్యవంశీ మరింత నిలకడగా రాణించి, తన శారీరక సామర్థ్యాన్ని మెరుగుపరచుకోవాలి. బీసీసీఐ యువ ఆటగాళ్లను నేరుగా జాతీయ జట్టులోకి తీసుకురాకుండా.. ముందుగా అండర్-19, భారత్-ఎ జట్ల ద్వారా రాటుదేలేలా చేస్తుంది. ఆ తర్వాతే అంతర్జాతీయ క్రికెట్‌లో ఆడిస్తోంది.




# సెట్లో ఆకతాయికి చుక్కలు చూపించిన సాయి ధన్సిక!

'కబాలి' సినిమాతో గుర్తింపు తెచ్చుకుని స్టార్ హీరోయిన్‌గా ఎదిగిన సాయి ధన్సిక తాజాగా ఓ ఇంటర్వ్యూలో షాకింగ్ సంఘటనను వెల్లడించింది. కేరళలో సినిమా షూటింగ్ సమయంలో మద్యం మత్తులో ఉన్న ఓ వ్యక్తి తన అంకుల్‌పై దాడి చేయడంతో తాను ఆగ్రహంతో అతడిని చితకబాదినట్లు చెప్పింది. "నా మనుషుల్ని ఎవరు ఏమైనా అంటే నేను ఊరుకోను" అంటూ ఆ క్షణంలో విచక్షణ లేకుండా స్పందించానని తెలిపింది. ఈ ఘటనను ఆపేందుకు దర్శకుడు, హీరో ప్రయత్నించినా తాను ఆగలేదని చెప్పుకొచ్చింది. సూపర్ స్టార్ రజనీకాంత్ నటించిన 'కబాలి' సినిమాతో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నారు నటి సాయి ధన్సిక . ఆ చిత్రంలో రజినీ కూతురు పాత్రలో కనిపించిన ఆమె తన నటనతో కుర్రకారుతో పాటు సినీ వర్గాల ప్రశంసలు అందుకుంది. గ్లామర్ కంటే నటనకే ప్రాధాన్యం ఇచ్చే పాత్రలను ఎంచుకుంటూ ముందుకు సాగుతున్న సాయి ధన్సిక తమిళంతో పాటు మలయాళ, కన్నడ, తెలుగు చిత్రాల్లోనూ నటించి ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకుంది. ఇటీవల ఆమె లీడ్ రోల్‌లో నటించిన 'యోగి డా' చిత్రం ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి రెస్పాన్స్ తెచ్చుకుంటోంది. 'షికారు' సినిమాతో టాలీవుడ్‌లో అరంగేట్రం చేసిన సాయి ధన్సిక తెలుగు ప్రేక్షకులకు దగ్గరైంది. ఆ సినిమాలో పూర్తి స్థాయి పాత్రలో కనిపించి తనదైన శైలిలో మెప్పించింది. ఆ తర్వాత 'అంతిమ తీర్పు', 'దక్షిణ' చిత్రాలతోనూ మెప్పించింది. తాజా చిత్రం 'యోగి డా'లో పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా కనిపించి మరోసారి తన నటనా సామర్థ్యాన్ని చాటింది. ఈ సినిమాకు గౌతమ్ కృష్ణ దర్శకత్వం వహించగా, వీ సెంథిల్ కుమార్ నిర్మాతగా వ్యవహరించారు. ఈ చిత్రం ఫిబ్రవరి 6న ప్రేక్షకుల ముందుకు రాగా.. ప్రమోషన్లలో బిజీగా ఉన్న సాయి ధన్సిక తాజా ఇంటర్వ్యూలో తన జీవితంలో జరిగిన ఓ షాకింగ్ సంఘటనను షేర్ చేసుకుంది.. కేరళలో సినిమా షూటింగ్ జరుగుతున్న సమయంలో ఆమె అంకుల్ వద్దకు ఓ వ్యక్తి వచ్చి ఫోటో దిగుతానని అడిగాడట. అయితే అతడు మద్యం మత్తులో ఉండటంతో అంకుల్ ఫోటోకు నిరాకరించగా ఆ వ్యక్తి కోపంతో అతడికి కొట్టి అక్కడి నుంచి పారిపోయేందుకు ప్రయత్నించాడట. ఆ సీన్ చూసిన వెంటనే తనకు విపరీతమైన కోపం వచ్చిందని సాయి ధన్సిక వెల్లడించింది. "నా వాళ్లని ఎవరు ఏమైనా అంటే నేను ఊరుకోను. ఆ క్షణంలో ఆలోచించకుండా అతడిని వెంబడించి పట్టుకుని చితకబాదాను" అని ఆమె చెప్పింది. తనకు మార్షల్ ఆర్ట్స్‌లో పరిచయం ఉండటంతో అతడిపై విచక్షణారహితంగా దాడి చేశానని, దర్శకుడు, హీరో వచ్చి ఆపేందుకు ప్రయత్నించినా తాను శాంతించలేదని చెప్పుకొచ్చింది. సుమారు 10 నిమిషాల పాటు అతడిపై పిడిగుద్దులు కురిపిస్తూనే ఉన్నానని, నా ప్రవర్తన చూసి సెట్లోని వారంతా షాకయ్యారని తెలిపింది. ఇక వ్యక్తిగత జీవితానికి వస్తే, సాయి ధన్సిక నటుడు విశాల్‌తో ప్రేమాయణంలో ఉన్న విషయం తెలిసిందే. గతంలో వీరిద్దరూ నిశ్చితార్థం చేసుకుని పెళ్లికి సిద్ధమయ్యారు. అయితే కొన్ని కారణాల వల్ల వివాహం వాయిదా పడింది. ఈ ఏడాది వీరి పెళ్లి జరగనున్నదనే వార్తలు వినిపిస్తున్నాయి. గ్లామర్‌తో పాటు ధైర్యం, ఆత్మవిశ్వాసం ఉన్న నటి అని మరోసారి నిరూపించిన సాయి ధన్సికపై రియల్ ఫైటర్ అంటూ అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు.



# 'స్పిరిట్' నుంచి ప్రకాష్‌రాజ్ ఔట్?




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా, సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ చిత్రం 'స్పిరిట్' నుంచి విలక్షణ నటుడు ప్రకాష్‌రాజ్ తప్పుకున్నారనే వార్తలు టాలీవుడ్‌లో కలకలం రేపుతున్నాయి. షూటింగ్ సమయంలో స్క్రిప్ట్, కీలక సన్నివేశం విషయంలో వంగా, ప్రకాశ్ రాజ్‌ల మధ్య విభేదాలు చోటుచేసుకున్నాయని ప్రచారం. అంతేకాదు, నటుడి ప్రవర్తనపై ప్రొడక్షన్ టీమ్ అసంతృప్తిగా ఉందన్న టాక్ కూడా వినిపిస్తోంది. ఇప్పటికే విడుదలైన ఆడియో టీజర్‌లో ప్రకాష్ రాజ్ వాయిస్ హైలెట్‌గా నిలవడంతో, ఆయన సడెన్ ఎగ్జిట్ ఫ్యాన్స్‌కు షాక్‌గా మారింది. ఇండియాస్ బిగ్గెస్ట్ సూపర్‌స్టార్ ప్రభాస్ క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. దేశవ్యాప్తంగా ఆయనకు ఉన్న ఫ్యాన్ బేస్, మార్కెట్ రేంజ్ ప్రస్తుత తరంలో ఎవరూ అందుకోలేని స్థాయిలో ఉంది. ఇటీవల ప్రభాస్ 'ది రాజా సాబ్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. హారర్–కామెడీ నేపథ్యంలో రూపొందిన ఈ చిత్రం మిక్స్‌డ్ టాక్ తెచ్చుకున్నప్పటికీ, ప్రభాస్ స్క్రీన్ ప్రెజెన్స్, స్టైల్, కామెడీ టైమింగ్‌కి అభిమానుల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. బాక్సాఫీస్ పరంగా భారీ అంచనాల్ని పూర్తిగా అందుకోకపోయినా, ప్రభాస్ క్రేజ్ మాత్రం ఏమాత్రం తగ్గలేదనే విషయాన్ని ఈ చిత్రం మరోసారి రుజువు చేసింది. ఇక అదే ఊపులో ప్రభాస్ చేస్తున్న మరో భారీ ప్రాజెక్ట్ 'స్పిరిట్'. సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా మీద మొదటినుంచే భారీగా అంచనాలున్నాయి. 'అర్జున్‌రెడ్డి', 'యానిమల్'లాంటి రా, ఇంటెన్స్ సినిమాలతో టాలీవుడ్ నుంచి బాలీవుడ్ వరకు ప్రత్యేక మార్క్ క్రియేట్ చేసిన వంగా ఈసారి ప్రభాస్‌తో ఏ స్థాయి కథ తీయబోతున్నాడనే ఆసక్తి సినీ వర్గాల్లో ఉంది. ఈ సినిమాలో ప్రభాస్ పవర్‌ఫుల్, స్ట్రిక్ట్, బోల్డ్ ఐపీఎస్ ఆఫీసర్‌గా కనిపించనున్నారని ఇప్పటికే క్లారిటీ వచ్చింది. ఈ చిత్రంలో హీరోయిన్‌గా బాలీవుడ్ బ్యూటీ తృప్తి దిమ్రి నటిస్తుండగా, కీలక పాత్రల్లో వివేక్ ఒబెరాయ్, కాంచన తదితరులు కనిపించనున్నారు. ఈ చిత్రానికి హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతం అందిస్తున్నారు. భద్రకాళి పిక్చర్స్, టీ–సిరీస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ మూవీ పాన్ ఇండియా స్థాయిలో భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతోంది. ప్రస్తుతం సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుండగా, మేకర్స్ ఇప్పటికే రిలీజ్ డేట్‌పై అధికారిక ప్రకటన కూడా చేశారు. 'స్పిరిట్' 2027 మార్చి 5న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇలాంటి సమయంలో ఈ సినిమాకు సంబంధించి ఓ షాకింగ్ న్యూస్ టాలీవుడ్‌లో హాట్‌టాపిక్‌గా మారింది. ఈ మూవీ నుంచి విలక్షణ నటుడు ప్రకాష్‌రాజ్ తప్పుకున్నారనే వార్తలు జోరుగా వినిపిస్తున్నాయి. ఓటీటీ ప్లే కథనం ప్రకారం... స్క్రిప్ట్ మరియు ఒక కీలక సన్నివేశం చిత్రీకరణ విషయంలో ప్రకాష్ రాజ్, సందీప్ రెడ్డి వంగా మధ్య తీవ్ర వాగ్వాదం జరిగిందట. అంతేకాదు, షూటింగ్ సమయంలో టైమింగ్, ప్రవర్తనకు సంబంధించిన సమస్యలతో ప్రొడక్షన్ టీమ్ అసంతృప్తి వ్యక్తం చేసిందని, అందుకే ఆయనను పక్కన పెట్టారనే ప్రచారం సాగుతోంది. అయితే దీనిపై ఇప్పటివరకు ప్రకాష్ రాజ్ గానీ, చిత్ర బృందం గానీ అధికారికంగా స్పందించలేదు. గతంలో విడుదలైన 'స్పిరిట్' ఆడియో టీజర్‌లో ప్రకాష్ రాజ్ వాయిస్ హైలెట్‌గా నిలిచింది. అలాంటి కీలక పాత్ర పోషిస్తున్న నటుడు సడెన్‌గా తప్పుకున్నారనే వార్తలు రావడంతో ఫ్యాన్స్ సోషల్ మీడియాలో విచారం వ్యక్తం చేస్తున్నారు. అంత ఇంపార్టెంట్ క్యారెక్టర్‌ని ఇప్పుడు ఎవరు చేస్తారంటూ అంటూ ప్రశ్నలు వేస్తున్నారు. 'స్పిరిట్' క్యాస్టింగ్ విషయంలో గతంలోనూ ఇలాంటి వివాదం చోటుచేసుకుంది. దీపికా పదుకొణెని ముందుగా హీరోయిన్‌గా తీసుకోగా ఆమె రోజుకు ఎనిమిది గంటలే పని చేస్తాననే డిమాండ్, కథలోని కొన్ని అంశాలపై అభ్యంతరాల కారణంగా వంగా, దీపిక మధ్య విభేదాలు తలెత్తాయని అప్పట్లో ప్రచారం జరిగింది. దీంతో దీపికాని తీసేసి ఆమె స్థానంలో త్రిప్తి దిమ్రిని తీసుకున్నారు. దీనిపై సందీప్, దీపికా మధ్య కొద్దిరోజులు మాటల యుద్ధం చోటుచేసుకుంది. తాజాగా ఈ మూవీ నుంచి ప్రకాష్‌రాజ్ వైదొలిగారన్న వార్త ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది.




# వాసివాడి తస్సాదియ్యా..



అక్కినేని అభిమానుల కోసం అన్నపూర్ణ స్టూడియోస్ నుంచి అదిరిపోయే సంక్రాంతి సర్ప్రైజ్ ఇచ్చింది. 2027 పొంగల్ రేసులో తమ సినిమా ఉంటుందని ప్రకటించింది. 2027 జనవరి 15వ తేదీని మార్క్ చేసి పెట్టుకోమని విడుదల తేదీ కూడా అనౌన్స్ చేసింది. "వాసివాడి తస్సాదియ్యా.. సోగ్గాళ్లు వస్తే పండగ ఇంకా కలర్‌ఫుల్‌గా ఉంటుంది" అంటూ పోస్ట్ పెట్టింది. సోగ్గాళ్లు వస్తున్నారంటూ చేసిన ఈ ప్రకటన ఇప్పుడు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. టాలీవుడ్ లో సంక్రాంతి సీజన్‌కు ఎంత డిమాండ్ ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతిని 'సినిమా పండగ'లా భావిస్తుంటారు కాబట్టి, స్టార్ హీరోల దగ్గర యంగ్ హీరోల వరకూ.. అందరూ తమ సినిమాలను అదే సీజన్ లో రిలీజ్ చెయ్యాలని కోరుకుంటారు.. పండగను టార్గెట్ గా పెట్టుకొని సినిమాలను పూర్తి చేస్తుంటారు. 2026 పండక్కి వచ్చిన సినిమాలన్నీ బాక్సాఫీస్ దగ్గర కాసుల వర్షం కురిపించడంతో, వచ్చే సంక్రాంతి కోసం తీవ్ర పోటీ నెలకొంది. ఈ నేపథ్యంలో అక్కినేని హీరోల నుంచి వచ్చే ఏడాది పండక్కి ఓ సినిమా రాబోతున్నట్లు ప్రకటన వచ్చింది. 2027 సంక్రాంతికి తమ నిర్మాణ సంస్థ నుంచి ఓ సినిమా రానుందని అన్నపూర్ణ స్టూడియోస్ సోషల్ మీడియా వేదికగా తాజాగా అధికారికంగా ప్రకటించింది. హీరో ఎవరు? డైరెక్టర్ ఎవరు? ఎప్పుడు షూటింగ్ స్టార్ట్ చేస్తారు? వంటి ప్రాజెక్ట్ వివరాలేమీ వెల్లడించకుండా, ఏకంగా విడుదల తేదీని అనౌన్స్ చేసింది. "వాసివాడి తస్సాదియ్యా. వచ్చే 15వ జనవరి 2027 సంక్రాంతికి సోగ్గాళ్లు వస్తే పండగ ఇంకా కలర్ ఫుల్ గా ఉంటాది కదా. డేట్ మార్క్ చేసుకోండి" అని అన్నపూర్ణ బ్యానర్ ఎక్స్ లో పోస్ట్ పెట్టింది. అన్నపూర్ణ స్టూడియోస్ ప్రకటనతో అక్కినేని అభిమానులు ఖుషీ అవుతున్నారు. ఇక్కడ హీరోలు ఎవరనేది ప్రస్తావించనప్పటికీ, 'సోగ్గాళ్లు' అని ప్రస్తావించడంతో.. ఈ సినిమా అక్కినేని హీరోలదే అని క్లారిటీ వచ్చేసింది. కింగ్ అక్కినేని నాగార్జున హీరోగా కళ్యాణ్ కృష్ణ దర్శకత్వంలో ' సోగ్గాడే చిన్నినాయనా ' అనే సినిమా వచ్చిన సంగతి తెలిసిందే. 2016 సంక్రాంతికి విడుదలైన ఈ చిత్రం.. బ్లాక్ బస్టర్ సక్సెస్ సాధించింది. ఆ ఏడాది పొంగల్ విన్నర్ గా నిలిచింది. 'సోగ్గాడే చిన్నినాయనా' చిత్రానికి సీక్వెల్ గా 2022 సంక్రాంతికి 'బంగార్రాజు' సినిమా వచ్చింది. కళ్యాణ్ కృష్ణ దర్శకత్వంలో నాగార్జున, అక్కినేని నాగ చైతన్య హీరోలుగా నటించిన ఈ చిత్రం మంచి విజయం సాధించింది. ఇదే ఫ్రాంచైజీలో ' బంగార్రాజు 3 ' వస్తుందని గత కొన్ని రోజులుగా ప్రచారం జరుగుతోంది. కళ్యాణ్ కృష్ణ ప్రస్తుతం స్క్రిప్ట్ పనుల్లో బిజీగా ఉన్నారని వార్తలు వచ్చాయి. ఇప్పుడు అన్నపూర్ణ స్టూడియోస్ ట్వీట్ తో ఈ వార్తలకు మరింత బలం చేకూరినట్లైంది.'కింగ్ 100' లేటెస్ట్ అప్డేట్.. సంథింగ్ స్పెషల్ అంటున్న నాగార్జున "వాసివాడి తస్సాదియ్యా" అనేది 'సోగ్గాడే చిన్నినాయనా', 'బంగార్రాజు' సినిమాల్లోని ఫేమస్ డైలాగ్. అందులోనూ 'సంక్రాంతి సోగ్గాళ్లు' అని మెన్షన్ చేశారు కాబట్టి, నాగార్జున – నాగచైతన్య కలిసి నటించబోతున్నారని తెలుస్తోంది. ఇది 'బంగార్రాజు'కి కొనసాగింపుగా ఉంటుందా? కళ్యాణ్ కృష్ణ డైరెక్ట్ చేస్తాడా? అనేది తెలియాలంటే ఇంకొన్నాళ్ళు ఆగాల్సిందే. ఇప్పటికైతే 2027 సంక్రాంతికి సోగ్గాళ్లు వస్తున్నారని తెలియడంతో అక్కినేని అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# వాలంటైన్స్‌కి సర్‌ప్రైజ్ ఇస్తోన్న 'పెద్ది' టీమ్!



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న రూరల్ స్పోర్ట్స్ డ్రామా ' పెద్ది 'పై అంచనాలు రోజురోజుకీ పెరుగుతున్నాయి . బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రానికి సంబంధించి ఫస్ట్ సింగిల్ ' చికిరి చికిరి ' ఇప్పటికే యూట్యూబ్‌లో సెన్సేషన్‌గా మారింది . తాజాగా ఈ సినిమా నుంచి రెండో పాటను వాలంటైన్స్ డే సందర్భంగా విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్టు సమాచారం. టాలీవుడ్‌లో భారీ క్రేజ్ ఉన్న స్టార్ హీరోల్లో మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్ ముందు వరుసలో ఉంటారు. 'ఆర్‌ఆర్‌ఆర్' తర్వాత ఆయన నుంచి వచ్చే ప్రతి సినిమాపై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు క్రియేట్ అవుతున్నాయి. అలాంటి సమయంలో రామ్‌చరణ్ హీరోగా నటిస్తున్న రూరల్ స్పోర్ట్స్ డ్రామా 'పెద్ది' సినిమా అంచనాలను మించి హైప్‌ను సొంతం చేసుకుంటోంది. 'ఉప్పెన' వంటి సెన్సేషనల్ హిట్‌తో దర్శకుడిగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న బుచ్చిబాబు సానా ఈ సినిమాను మరింత భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నారు. వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తుండగా, మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో భాగస్వాములుగా ఉండటం సినిమాకు అదనపు ఆకర్షణ తీసుకొస్తోంది. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం, అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైన్, జగపతిబాబు, శివ రాజ్‌కుమార్, దివ్యేందు శర్మ వంటి స్టార్ క్యాస్టింగ్ ఈ చిత్రాన్ని ప్రత్యేకంగా నిలబెడుతున్నాయి. హీరోయిన్‌గా బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ నటిస్తుండటం మరింత హైప్ తీసుకొస్తోంది. ఈ సినిమా నుంచి ఇప్పటికే విడుదలైన ఫస్ట్ సింగిల్ 'చికిరి చికిరి' ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. తెలుగులో 150 మిలియన్లు, అన్ని భాషల్లో 200 మిలియన్లకు పైగా వ్యూస్‌తో యూట్యూబ్‌లో సెన్సేషన్ క్రియేట్ చేసింది. చరణ్ ఎనర్జీ, స్టైల్, విజువల్స్ అభిమానులను బాగా అలరించాయి. తొలి పాటతోనే ఇంత హైప్ రావడంతో, ఇక రెండో పాట ఎలా ఉంటుందన్న ఆసక్తి అందరిలోనూ నెలకొంది. తాజా సమాచారం ప్రకారం 'పెద్ది' నుంచి సెకండ్ సింగిల్‌ని వాలంటైన్స్ డే సందర్భంగా విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ పాట పవర్‌ఫుల్ ఇంట్రడక్షన్ సాంగ్‌గా ఉండబోతుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. రామ్‌చరణ్ క్యారెక్టర్‌ని గ్రాండ్‌గా ఎలివేట్ చేసేలా ఈ పాటను రూపొందించినట్లు సమాచారం. ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ ఈ గీతానికి స్టెప్పులు డిజైన్ చేసినట్లు తెలుస్తోంది. ఈ పాటలో చరణ్ మాస్ ఎనర్జీ, డాన్స్ మూమెంట్స్ అభిమానులకు పండగలా ఉండనున్నాయనే అంచనాలు ఉన్నాయి. దర్శకుడు బుచ్చిబాబు సానా ఈ సాంగ్ గురించి మాట్లాడుతూ... ఇది ఖచ్చితంగా అభిమానులకు ఓ బ్లాస్ట్‌లా ఉంటుందని సంకేతాలు ఇచ్చారు. వాస్తవానికి ఈ పాటను సంక్రాంతికే విడుదల చేయాలనుకున్నప్పటికీ, కొన్ని కారణాల వల్ల వాయిదా పడింది. ఇప్పుడు వాలంటైన్స్ డే స్పెషల్‌గా రిలీజ్ చేయాలనే ప్లాన్ మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది.ఇక సినిమా విడుదల తేదీ విషయానికి వస్తే.. చరణ్ పుట్టినరోజు సందర్భంగా మార్చి 27న పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేయాలని భావించిన మేకర్స్, ఆ తేదీని వాయిదా వేసినట్లు ప్రకటించారు. తాజా నిర్ణయం ప్రకారం ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా ఏప్రిల్ 30న థియేటర్లలో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే ఫస్ట్ సింగిల్‌తో మూవీపై భారీ హైప్ ఏర్పడగా, సెకండ్ సింగిల్ ఆ అంచనాలను మరింత పెంచేలా ఉంటుందని మెగా అభిమానులు ఆశిస్తున్నారు.జ

Owned by Katikala Vara Prasad,Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Banka Indira . at D.no. 465 Le out no2. Dodleru Road. Ysr jagananna colony. Krosuru.Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/2015/62250. Ph:9849707349 email:kvp6858@gmail.com